# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం
హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

సోమవారం | 12 జనవరి, 2026 | పేజీలు : 06




వివరాలు మెయిన్‌లో

## మేడారం అభివృద్ధిని దేశానికి చాటిచెబుదాం

భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా చూస్తాం అన్ని ఏర్పాట్లు త్వరలో పూర్తి అవుతాయి ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క



## విశ్వకర్మల సమస్యలు సిఎం దృష్టికి తీసుకెళ్తా




### ఎంఎల్ఏ నాయిని రాజేందర్ రెడ్డి

**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:** విశ్వకర్మల సమస్యలు సిఎం దృష్టికి తీసుకెళ్తానని వరంగల్ పశ్చిమ ఎంఎల్ఏ నాయిని రాజేందర్ రెడ్డి పేర్కొన్నారు. వరంగల్‌లోని కీర్తి గార్డెన్స్‌లో విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘం సర్వసభ్య సమావేశం ఆదివారం ఘనంగా జరిగింది. విశ్వకర్మ భగవాన్ పూజతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇటీవల స్వర్గస్తులైన విశ్వబ్రాహ్మణులకు సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా పశ్చిమ ఎంఎల్ఏ నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ విశ్వబ్రాహ్మణులకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని పేర్కొన్నారు. అర్హులైన వారికి ప్రభుత్వ పథకాలు అందజేస్తామని వివరించారు. విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎర్రోజు బిక్షపతి చారి మాట్లాడుతూ విశ్వబ్రాహ్మణ కుల వృత్తులపై జరగుతున్న దోపిడికి అరికట్టాలని డిమాండ్ చేశారు. వృత్తి భద్రత కల్పించాల్సిందిగా ప్రభుత్వాన్ని కోరారు. 50 సంవత్సరాలు నిండిన విశ్వబ్రాహ్మణులకు పెన్షన్ కల్పించాలన్నారు. విశ్వబ్రాహ్మణ వృత్తికి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి పాలక మండలి నియామకం చేయాలన్నారు. ప్రభుత్వం స్పందించకుంటే ఉద్యమాట పెడతామని హెచ్చరించారు. విశ్వబ్రాహ్మణ కుల బంధువుల అభిప్రాయాలను సేకరించి, భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తామని తెలిపారు. రాబోయే రోజుల్లో విశ్వబ్రాహ్మణుల హక్కుల సాధన కోసం ప్రత్యేక సమావేశాలు నిర్వహిస్తూ, జాతి అభివృద్ధి దిశగా ముందుకు సాగుతామని ప్రకటించారు. ఈ సమావేశంలో మానుకోట మాజీ ఎంఎల్ఏ బండి పుల్లయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు నౌండ్ల సంతోష్ చారి, నందిపేట రవీంద్ర చారి, తల్లోజు చెన్నయ్య చారి, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ శృంగారం భాస్కరాచారి, తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మహత్య చేసుకున్న చేనేత కార్మికుడు

**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** చేనేత వృత్తిలో ఉపాధి కరువై, ఆర్థిక కష్టాలను తట్టుకోలేక ఓ చే నేత కార్మికుడు బలవన్మరణానికి పాల్పడ్డాడు. యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరుకు చెందిన చిట్టిమల్ల శివకృష్ణ (43) అనే చేనేత కార్మికుడు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన స్థానికంగా విషాదాన్ని నింపేసింది. ఆరునెలల క్రితం బచ్చన్నపేటకు వలసవచ్చి నివాసం ఉం టుందన్నాడు. శివకృష్ణ అప్పుడపుడు బచ్చన్నపేటకు వచ్చి వెళ్తుండేవాడు. వృత్తిలో సరైన ఆదాయం లేక పోవడంతో తీవ్ర మనోవేధనకు గురవుతున్నాడు. ఈ క్రమంలో ఆదివారం తెల్లవారు జామున తాము అద్దెకు ఉంటున్న ఇంటి ఆవరణలో చీరతో ఉరివేసుకుని ప్రాణాలు విడిచాడు. మృతుని భార్య లావణ్య పోలీసులకు ఫిర్యాదు చేసింది. మృతునికి భార్య, ఇద్దరు పిల్లలున్నారు. పోలీసులు కేసు నమోదుచేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జనగామ ఏరియా ఆసుపత్రికి తరలించారు.

## 'ప్రజాపక్షం' క్యాలెండర్ ఆవిష్కరించిన పల్లా సుందర్ రాంరెడ్డి

**ప్రజాపక్షం/దేవరుప్పుల:** ప్రజాపక్షం నూతన క్యాలెండర్‌ను బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పల్లా సుందర్ రాంరెడ్డి ఆదివరంమండలంలోని నీర్మాల గ్రామంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల కోసం నిరంతరం పార్టీలకు అతీతంగా పనిచేస్తున్న పత్రిక ప్రజాపక్షమని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పల్లెర్ల సంధ్యారాణి నవీన్, ఉపసర్పంచ్ సంతోష్‌రెడ్డి, జలంధర్ రెడ్డి, నరసింహులు, మల్లారెడ్డి, ఐలయ్య, మైసయ్య, రాములు, సత్యనారాయణ, రవి, వార్డు మెంబర్లు శ్రీను, ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.



## రజక సంఘం భవన నిర్మాణానికి కృషి చేస్తా



ప్రజాపక్షం/కొడకండ్ల: కొడకండ్ల మండల కేంద్రంలో రజక సంఘం భవన నిర్మాణానికి స్థానిక ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి, కాంగ్రెస్ ఇంచార్జ్జి ఝాన్సిరెడ్డిల సహకారంతో కృషి చేస్తానని సర్పంచ్ దూలం మమత సతీష్ గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రజకులు ఐకమత్యంతో ఉండాలని సమిష్టిగా ఎమ్మెల్యే సహకారంతో భవిష్యత్‌లో అభివృద్ధి పనులు చేసుకుందామన్నారు. అనంతరం సర్పంచ్ దంపతులకు, ఉప సర్పంచ్, వార్డు సభ్యులకు సంఘం సభ్యులు సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ షన్ను, వార్డు సభ్యులు అందె అరుణ్ కుమార్, రజక సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## దీక్ష శిబిరాన్ని విజయవంతం చేయండి

ప్రజాపక్షం/పాలకుర్తి: తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి విజ్ఞప్తి చేస్తూ సోమవారం జిల్లాలో జరిగే రీలే నిరాహార దీక్ష కార్యక్రమం విజయవంతం చేయాలని తెలంగాణ ఉద్యమకారుల సంఘం జిల్లా అధ్యక్షుడు గుగులోతు రాములు కోరారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ ఉద్యమకారులు అందరు ఐకమత్యంతో సమస్యలు పరిష్కరించుకోవాలన్నారు. ప్రతి ఒక్కరు తెలంగాణ ఉద్యమకారుల రిలే నిరాహార దీక్షకు అధిక సంఖ్యలో తరలిరావాలన్నారు.

## కెసిఆర్ ఆశీస్సులు, ప్రజల ఆశీర్వాదంతో గెలిచా

ప్రజాపక్షం/తరిగొప్పుల: కేసీఆర్ ఆశీస్సులతో ప్రజల ఆశీర్వాదంతో గెలిచానని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో బారాస మండల అధ్యక్షుడు పింగిలి జగన్మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో వివిధ పార్టీల నుండి ఎమ్మెల్యే సమక్షంలో బారాస తీర్థం తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి కేసీఆర్‌పై నోరు జారితే సహించేది లేదన్నారు. కొమ్మూరి ప్రతాపరెడ్డికి కమీషన్ల మీద సోయి ప్రజలపైన లేదని ఘాటుగా విమర్శించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు మల్లయ్య, వెంకట్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, లింగం, జుంలాల్, సుదర్శన్‌గౌడ్, రవి, రాజు, శ్రీనివాస్, బాలరాజ్, వంగ రామరాజు, పాల్గొన్నారు.

## ఒసిల సింహా గర్జనకు బయల్దేరిన ఒసి జెఎసి నాయకులు

ప్రజాపక్షం/తరిగొప్పుల: ఓసీల సింహగర్జనకు జేఏసీ పిలుపుమేరకు హన్మకొండలో ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీలో జరిగే బహిరంగ సభకు మండల కేంద్రం నుండి ఓసీ జేఏసీ నాయకులు భారీగా తరలివెళ్లారు. తరలివెళ్లిన వారిలో పింగలి జగన్మోహన్ రెడ్డి, ఏదెల్లి శ్రీనివాసరెడ్డి, పింగళి వేణుగోపాల్‌రెడ్డి, జీడిగం కనకయ్య, బెజిగం లక్ష్మి నారాయణ, బెజిగం రాజు, పింగిలి ఇంద్రారెడ్డి, మినుకూరి జైపాల్‌రెడ్డి, ఏదెల్లి శ్రావణ్‌రెడ్డి, అర్జుల అరుణ్‌రెడ్డి, భీమ్ రెడ్డి నరేందర్ రెడ్డి, నాగబండి హరీష్, తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 18 నుండి జిల్లా స్థాయి చెస్ పోటీలు




ప్రజాపక్షం/కాటారం: జిల్లా కేంద్రంలోని భారత్ ఫంక్షన్ హాల్‌లో ఈ నెల 18 నుండి జిల్లా స్థాయి చెస్ పోటీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా చెస్ అసోసియేషన్ అధ్యక్షుడు కౌటం రవి పటేల్,గౌరవ అధ్యక్షుడు పంతకాని సమ్మయ్యపేర్కొన్నారు.ఆదివారం మండలకేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి చెస్ అసోసియేషన్ సమావేశంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా చెస్ అసోసియేషన్ జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.గౌరవ అధ్యక్షుడు పంతకాని సమ్మయ్య,అధ్యక్షుడు కౌటం రవి పటేల్,ఉపాధ్యక్షుడు జనగామ కార్తీక్ రావు,ముద్దం బాపు,గంట దేవదాస్,కార్యదర్శులుగా కడారి విక్రం,పాగె ప్రవీణ్,ప్రకాష్,శ్రీరాములు,ఆత్మకూరు కుమార్,మారపాక రాజేంద్రప్రసాద్,కోశాధికారి ఎస్‌కె ఆసిఫ్,ముఖ్య సలహాదారుడు కుంభం రమేష్,ఈసీ సభ్యులు సీ స్పందన,సిహెచ్ ఓదేలు,పాషా,మురళి,రామనారాయణ లనుఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షుడు పంతకాని సమ్మయ్య,అధ్యక్షుడు కౌటం రవి పటేల్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత క్రీడాకారుల నైపుణ్యాలను వెలికి తీసి ప్రోత్సహించేందుకే జిల్లాస్థాయి చెస్‌పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఇందులో పాల్గొని గెలుపొందిన విజేతలకు ప్రథమ బహుమతిగా 10 వేల నగదు,రెండవ బహుమతిగా 5 వేలుమూడవ బహుమతిగా 3 వేలు నగదు ఇవ్వనున్నట్లు తెలిపారు.ఆసక్తి గల క్రీడాకారులు 200 రూపాయలు ఎంట్రీ ఫీజు చెల్లించి పాల్గొనాలని అన్నారు.ఎంట్రీ ఫీజు చెల్లించాల్సిన తేదీ ఈ నెల 17 వరకు ఉంటుందని ఆసక్తి గలవారు 960388621,9010685005 నంబర్లను సంప్రదించాలని కోరారు.

## కష్టకాలంలో అండగా నిలుస్తాం



ప్రజాపక్షం/మంగపేట: మంగపేట మండలంలో పార్టీ కోసం నిరంతరం శ్రమించే ప్రతి కార్యకర్తను తన కుటుంబ సభ్యుడిలా భావించి కష్టకాలంలో ఉన్నా కార్యకర్తకు పార్టీ అండగా ఉంటుంది అని బిఆర్‌ఎస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు అన్నారు. ఆదివారం మండలంలో బిఆర్ ఎస్ పార్టీ బాధిత కుటుంబాలను పరమర్శించి ఓదార్చారు. మానవత్వాన్ని కార్యకర్తల పట్ల తనకున్న మమకారాన్ని చాటుకున్నారు. బోరు నర్సాపూర్ లో బిఆర్ ఏస్ పార్టీ మండల సోషల్ మీడియా ఇంచార్జి గుడివాడ శ్రీహరి కుమారుడు ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై తీవ్రంగా గాయపడిన విషయం తెలియగానే ప్రమాదం జరిగిన రోజే వెంటనే జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్ బాబు ఏమాత్రం ఆలస్యం చేయకుండా ఆ రోజే స్వయంగా ఆసుపత్రికి చేరుకున్నారు. అక్కడ చికిత్స పొందుతున్న బాబును పరామర్శించడమే కాకుండా ఆదివారం వారి ఇంటికి వచ్చి శ్రీహరి కుటుంబాన్ని పరమర్శించి ఆర్థిక సహాయం చేసి ఓదార్చారు తిమ్మంపేట లో బిఆర్‌ఎస్ మండల నాయకులు పూసల నర్సింహారావు తండ్రి లక్ష్మయ్య ఇటీవల మృతి చెందాగా వారి కుటుంబానికి పార్టీ తరుపున సానుభూతి తెలిపి ఓదార్చి వారి ఆత్మకు శాంతి చేకూర్చాలని, ఓదార్చి ఆర్థిక సహాయం చేసి అలాగె బుచ్చంపేటలో బిఆర్‌ఎస్ పార్టీ మహిళా విభాగం నాయకురాలు మెట్టు కవిత అత్త మెట్టు లక్ష్మి ఇటీవల చల్వాయిలో కారు యాక్సిడెంట్ మృతి చెందాగా వారి కుటుంబాన్ని పరమర్శించి ఓదార్చి పార్టీ ఎప్పుడు మీకు అండగా ఉంటుంది అని ఆర్థిక సహాయం చేసి మనో ధైర్యాన్ని కల్పించి ఓదార్చారు. వీరి వెంట జిల్లా నాయకులు తాటి కృష్ణ, ఎండి వాలీబాబా, చిట్టీమల్ల సమ్మయ్య, యాలవర్తి శ్రీనివాస్, దంతనపెల్లి నరేందర్, పూజారి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## మల్లూరు ఆలయంలో పోటెత్తిన భక్తులు



ప్రజాపక్షం/మంగపేట: మండలంలో మల్లూరు హేమచల కొండల్లో వెలసిన ప్రముఖ శైవ క్షేత్రం శ్రీ హేమచల శ్రీ లక్ష్మి నృసింహ చెంచులక్ష్మి అదిలక్ష్మి అమ్మవార్ల ఆలయంలోఆదివారం భక్తులు పోటేత్తారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు పాఠశాల సెలవులు ప్రకటించగానే పిల్లా పాపలతో మహా కుంభమేల మేడారం దర్శనం అనంతరం ఏటూరునాగారం బూర్గంపహాడ్ రహదారి అనుకోని ఉన్నా మల్లూరు గుట్టల్లో వెలసిన హేమాచలుని దర్శనానికి మొక్కులు తీర్చుకోవడానికి భక్తులు అధిక సంఖ్యల్లో స్వామి వారి సన్నిధిలోకి వచ్చి స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయంలో భక్తులకు ఆలయం ప్రాఘనం అంతా నిండిపోయింది. ఆలయం అంతా హరి నామ స్మరణతో మర్మోగింది దర్శనానికి వచ్చిన భక్తులకు అర్చకులు తీర్ధ ప్రసాదాలు అందజేశారు. గుట్టపైకి వచ్చిన భక్తులకు ఆలయం ఈఓ సిబ్బంది త్రాగు నీరు అన్నదానం పార్కింగ్ సదుపాయాలి కల్పించారు.

## కొయ్యూరు గుత్తికొయగూడెంలో దుస్తులు పంపిణీ



ప్రజాపక్షం/మంగపేట/కన్నాయిగూడెం: ములుగు జిల్లా కన్నాయి గూడెం మండలం చింత గూడెం గ్రామ పంచాయితీ పరిధిలో గల కొయ్యూరు గొత్తి కోయగూడెంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటి సంస్థ దుస్తుల పంపిణీ కార్ర్యమం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర గవర్నర్ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షులు జిష్ణుదేవ్ వర్మ ఆదేశాలతో ములుగు జిల్లా పాలనాధికారి ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షులు దివాకర టియస్ సూచన మేరకు ఈ కార్యక్రమం చేపట్టారు. ఆభయ ఫౌండేషన్ వారు అందించిన దుస్తులను చింత గూడెం సర్పంచ్ అల్లెం అనిత నర్సింగరావు, ఉప సర్పంచ్ దుర్గం అనిత ప్రభాకర్, బుట్టయి గూడెం సర్పంచ్ జాడి రాంబాబు, కన్నాయిగూడెం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు యండి అఫ్సర్ పాష, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటి ములుగు జిల్లా పాలక మండలి సభ్యుడు ముస్కు గోవర్దన్ రెడ్డి, అభయ ఫౌండేషన్ వారు 20 కుటుంబాలకు పంపించిన కుర్తాలు పిన్నోస్ బ్లౌజ్ లు బ్లాంకెట్స్ నెక్కర్స్ పైజామాలు ట్రవుసెస్ షర్ట్స్ తదితర రకాల దుస్తులను పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వంగల సుమన్ ఎస్సీ ఎస్టీ అట్రాసిక్ మెంబర్ సునార్కని రాంబాబు, మాజీ ఉపసర్పంచ్ జంగా కృష్ణ, యూత్ అధ్యక్షులు గోస్కుల నవీన్, గోస్కుల సదన్ రావు, మహేష్ సాంబయ్య, నాయకులుతో పాటు గొత్తి కోయ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## స్వామి జిమ్ కార్యక్రమానికి డీసీపీ హాజరు



ప్రజాపక్షం/జనగామ టౌన్: జనగామ పట్టణంలో స్వామి జిమ్ సెంటర్‌లో నిర్వహించిన పుష్ ఆప్స్, షోల్డర్, ఓవర్ హెడ్ ప్రెస్ పోటీలకు జనగామ డీసీపీ రాజమహేంద్ర నాయక హాజరై విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎక్స్ ఎంపీపీ రాజు, కలెక్టర్ సీసీ రాజు, సత్యపాల్, మనోజ్ పాల్గొన్నారు.

## పరామర్శించిన పల్లా సుందర్ రాంరెడ్డి

ప్రజాపక్షం/దేవరుప్పుల: మండలంలోని నీర్మాల గ్రామ బీఆర్‌ఎస్ పార్టీ కార్యదర్శి వడ్లకొండ యాదగిరి కొద్ది రోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతూ మృతిచెందగా ఆదివారం బీఆర్‌ఎస్ పార్టీ జిల్లా నాయకులు పల్లా సుందర్ రాంరెడ్డి వారి ఇంటికి వెళ్లి భౌతిక దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది. వారి వెంట గ్రామ సర్పంచ్ సంధ్యారాణి నవీన్, ఉప సర్పంచ్ సంతోష్‌రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు జలెందర్ రెడ్డి, ఐలయ్య, మైసయ్య, రాములు, సత్యనారాయణ, రవి, వార్డు మెంబర్లు, నరసింహ, శ్రీను, ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.

## గర్జన సభకు తరలివెళ్లిన ఆర్యవైశ్యులు

ప్రజాపక్షం/జఫర్‌గడ్: హన్మకొండ ఆర్ట్స్ కళాశాల మైదానంలో జరుగనున్న ఓసీ సింహ గర్జన భారీ బహిరంగ సభకు జఫర్గడ్ మండల ఆర్యవైశ్యులు పెద్ద ఎత్తున తరలివెళ్లారు. జాతీయ, రాష్ట్ర స్థాయిలో ఓసీ కమిషన్‌ను ఏర్పాటుచేయాలని, ఈడబ్ల్యూసీ రిజర్వేషన్ల అర్హతకు ఆదాయ పరిమితి పెంచాలనే, తదితర డిమాండ్లతో రాష్ట్రస్థాయి సదస్సును ఆదివారం హన్మకొండలో జరుగుతున్నట్లు ఆర్యవైశ్యులు తెలిపారు. సంఘ నాయకులు అంచూరి యుగంధర్, దాంశెట్టి సోమన్న, ఇమ్మడి అశోక్, గందె సోమన్న, బోనగిరి శ్రవణ్ కుమార్, పాలకుర్తి రాజన్న, దాంశెట్టి రామయ్య, బజ్జూరి రాజు, ఇమ్మడి అనిల్, సుధీర్, హరిశంకర్, బజ్జూరి సంతోష్, బెలిదె వెంకన్న, పట్టూరి శ్రీధర్, రమేష్, రాజ్, తదితరులు ఈ సమావేశానికి తరలివెళ్లారు.

## మృతునికి నివాళులు అర్పించిన గ్రామ సర్పంచ్ ఎడ్ల వెంకటయ్య

ప్రజాపక్షం/జఫర్‌గడ్: మండలంలోని రఘునాథపల్లి గ్రామానికి చెందిన ముప్పిడి ఎల్లయ్య మృతిచెందగా విషయం తెలుసుకున్న సర్పంచ్ ఎడ్ల వెంకటయ్య కీసరి జయలరెడ్డి భూపారెడ్డికి రూ.2వేలు, ఎడ్ల వెంకటయ్యకు రూ.1వేయి ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నీలకంటి కుమారస్వామి, భోగం సాయిలు, ముప్పిడి అనిల్, ఎడ్ల నరసయ్య, ఎడ్ల శంకర్, పాస్టర్ కుమార్, ఎడ్ల వెంకటస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఒడ్డె ఓబన్న జయంతి వేడుకలు

ప్రజాపక్షం/జనగామటౌన్: ఒడ్డె ఓబన్న జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరుపున ఆదివారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ప్రాంగణంలో నిర్వహించిన ఒడ్డె ఓబన్న జయంతి వేడుకలకు జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి ఎన్ఎల్ నరిసంహారావు, మాచర్ల బిక్షపతి, పండుగ హరీష్, వడ్డెర కుల సభ్యులు రాములు, దుర్గయ్య, శివరాత్రి కుమార్, రాజు, రవీందర్, సిబ్బంది హాజరవడం జరిగింది.

## అరబిందో హై స్కూల్‌లో ఘనంగా సంక్రాంతి వేడుకలు

ప్రజాపక్షం/జనగామ టౌన్: పట్టణంలోని శ్రీఅరబిందో హైస్కూల్‌లో సంక్రాంతి పండుగ సందర్భంగా విద్యార్థులలో భారతీయ సంప్రదాయాలు, సంస్కృతి పట్ల అవగాహన పెంపొందించే ఉద్దేశంతో సంక్రాంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం ఈ ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ పండుగల ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల్లో... బిజెపి సత్తా చాటుతాం

**ప్రజాపక్షం/గజ్వేల్:** త్వరలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో సత్తా చాటుతామని బిజెపి నేత, జిల్లా టెలికాం బోర్డు సభ్యులు కమ్మరి శ్రీనివాస్ పేర్కొన్నారు. ఆదివారం ఆయన స్థానిక మీడియాతో మాట్లాడారు. పార్టీ శ్రేణుల కృషి ఫలితంగా గత అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి మెరుగైన ఫలితాలు సాధించగా, అదే స్ఫూర్తితో గజ్వేల్ మున్సిపల్ పై బిజెపి జెండా ఎగరవేస్తామని స్పష్టం చేశారు. ముఖ్యంగా ప్రధాని నరేంద్ర మోడీ చేపడుతున్న ప్రజా సంక్షేమ పథకాలతో పేదలు అండగా నిలుస్తుండగా, మెదక్ ఎంపీ రఘునందన్ రావు కార్యకర్తల కష్టసుఖాల్లో భాగస్వాములు అవుతున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రజా వ్యతిరేక పాలనపై ప్రజలు ఆగ్రహంతో ఉండగా, ప్రజలను చైతన్యం చేస్తూ మున్సిపల్ పరిధిలోని 20 వార్డుల్లో సత్తా చాటుతామని అన్నారు. కాగా ముంపు గ్రామాల ఓటర్లను మున్సిపల్ లో చేర్చిన యంత్రాంగం వార్డుల సంఖ్య పెంచకపోగా, ఓటర్లను సంబంధంలేని వార్డులలో చేర్చినట్లు పేర్కొన్నారు. అయితే అస్తవ్యస్త ఓటరు లిస్టు, వార్డుల విభజనపై ఎన్నికల అధికారులకు ఫిర్యాదు చేసినట్లు వివరించారు.

## కివి పాఠశాలలో సంక్రాంతి ముగ్గుల పోటీలు

**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:** వరంగల్ కరీమాబాద్ ఎస్ఎస్ఆర్ తోట సమీపంలో ఉన్న కివి పాఠశాలలో సంక్రాంతి ముగ్గుల పోటీలు తెలుగు రాష్ట్రాల ముఖ్యంగా తెలుగు వారికి సంబంధించిన అతి ముఖ్యమైన పండుగలు ఒకటైన సంక్రాంతి అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులు పాల్గొని అందమైన రంగవల్లులతో పాఠశాల ప్రాంగణాన్ని అలంకరించడం జరిగింది. ఈ సందర్భంలో విద్యార్థిని, విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ దాసి సతీష్ మూర్తి, వైస్ ప్రిన్సిపల్ అన్నదేవర ప్రవీణ్ కుమార్, పాఠశాల డైరెక్టర్ దాసి రజిని, ఇతర అధ్యాపక బృందం విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## దీక్షకుంట్లలో సంక్రాంతి క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

**ప్రజాపక్షం/నెక్కొండ:** నెక్కొండ మండలం దీక్షకుంట్ల గ్రామంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ భూలక్ష్మి రంజిత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సంక్రాంతి క్రికెట్ టోర్నమెంట్‌ను టిపిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి శనివారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు యువతలో క్రమశిక్షణ, ఐక్యతతో పాటు శారీరక దృఢత్వాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి క్రీడా కార్యక్రమాలను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నెక్కొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బక్కి అశోక్, మండల ప్రధాన కార్యదర్శి కుసుమ చెన్నకేశవులు, పట్టణ అధ్యక్షులు ఈదునూరి సాయికృష్ణ, రామాలయం కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి, ఓబిసి జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు, మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండలాధ్యక్షుడు సింగం ప్రశాంత్, దీక్షకుంట గ్రామ సర్పంచ్ జమాండ్ల భూలక్ష్మి రంజిత్, వార్డు సభ్యులు, కాంగ్రెస్ నాయకులు, యూత్ నాయకులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అలాగే టోర్నమెంట్ నిర్వహణలో మేనేజ్‌మెంట్ సభ్యులు మునుకు రుత్విక్, పతంగి సాయికుమార్, బండారి సాయి కుమార్, పొనకంటి సూర్య ప్రకాష్, తదితరులు విశేషంగా కృషి చేశారు.

## బిసిల ఆత్మ గౌరవాన్ని దెబ్బతీసే విధంగా మాట్లడడం సరికాదు



**ప్రజాపక్షం/మహాదేవపూర్:** బీసీల ఆత్మ గౌరవాన్ని బీసీ నాయకులే దెబ్బతీసేలా వ్యాఖ్యానించడం సరికాదని బీసీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేసారు.ఆదివారం మండలకేంద్రంలోని ప్రెస్ క్లబ్ ఆవరణలో బీసీ సంఘం నాయకుల ఆధ్వర్యంలో పాత్రికేయులతో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు.ఈ సందర్భంగా కాటారం డివిజన్ బీసీ సంఘం అధ్యక్షుడు సముద్రాల తిరుపతి మాట్లాడుతూ బీసీ నాయకులే బీసీలను చిల్లర గాళ్లు అంటూ మాట్లాడడం బాధాకరమని అన్నారు.తప్పుడు కుల ధృవీకరణపత్రాలు పొందిన వారికి కాకుండా అసలైన బీసీల కోసం మాట్లాడితే తప్పేమిటని ప్రశ్నించారు.తప్పుడు కుల ధృవీకరణ పత్రాలను వెంటనేరద్దు చేసి ధృవీకరణ పత్రాలు పొందిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేసారు.తాము చేస్తున్న న్యాయపోరాటాన్ని బీసీ నాయకులే నీరుగారుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేసారు.అనంతరం బీసీ సంఘం నాయకుడు నాగుల సంతోష్ మాట్లాడుతూ కాళేశ్వరంలో ఉన్న రెడ్డి కులస్తులకు లేని బీసీ సర్టిఫికెట్లు ఇద్దరికి మాత్రమే ఎలా ఉంటాయని ప్రశ్నించారు.ఇటీవలి కాలంలో ఎవ్వరూ బిసి కుల ధృవీకరణ పత్రాలు పొందలేదని రాష్ట్రస్థాయి నాయకుడు మాట్లాడిన మాటలకు సమాధానం చెప్పాలని అన్నారు. రేగొండ మండలానికి చెందిన ఓ మహిళ తీసుకున్న సర్టిఫికెట్ గురించి ఏమంటారని ప్రశ్నించారు.అనంతరం గ్రందాలయ మాజీ డైరెక్టర్ మాట్లాడుతూ ఇది కేవలం ప్రాంతీయ సమస్య కాదని రాష్ట్రవ్యాప్త రాజకీయ,ఆర్థిక మానవ హక్కుల సమస్య అని అన్నారు.2018 లో కొంతమంది అధికారుల తప్పిదమే అక్రమ సర్టిఫికెట్లు అన్నారు. రెడ్డిగాండ్ల కులస్థులపై ప్రత్యేక కమిటీ వేయించి నిజనిర్ధారణ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం జిల్లా కలెక్టర్ స్పందించి వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో బొల్లం కిషన్,చెన్నూరి వెంకటయ్య పాల్గొన్నారు.

## భూపాలపల్లి మున్సిపల్‌పై బిఆర్ఎస్ జెండా ఎగరడం ఖాయం



**ప్రజాపక్షం/భూపాలపల్లి :** భూపాలపల్లి మున్సిపాలిటీ గడ్డపై బిఆర్ఎస్ జండా ఎగరవే యడం ఖాయ మని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డి భీమా వ్యక్తం చేశారు. ఆదివారం భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 3వ వార్డు సీఆర్ నగర్, బాంబులగడ్డ లో పట్టణ అధ్యక్షుడు కటకం జనార్దన్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన రమణన్న బస్తీ బాట కార్యక్రమం లో మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రజలకు అమలు కాని హామీలు ఇచ్చి మోసం చేసిందని, ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. భూపాలపల్లి మున్సిపాలిటీ బిఆర్ఎస్ హాయంలోనే అభివృద్ధి చెందిందని రెండేళ్ల కాంగ్రెస్ ప్రభుత్వం చేసింది శూన్యమన్నారు. మళ్లీ బిఆర్ఎస్ ప్రభుత్వంలోని మున్సిపాలిటీ అభివృద్ధి సాధ్యమని, పేద ప్రజల సంక్షేమం కోసం పోరాటం చేసిన బిఆర్ఎస్ పార్టీ కైవసం చేసుకునే విధంగా కార్యకర్తలు కంకణ బద్ధులై సైనికుల్లా పనిచేయాలని రమణ రెడ్డి ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ 3వ వార్డులో బిఆర్ఎస్ పార్టీ తరుపున ఎవరిని పోటీలో నిలిపిన వారిని గెలిపించా లని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ గండ్ర హరీష్ రెడ్డి, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్ గౌడ్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ పిల్లమర్రి శారద నారాయణ, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## ఒసిల సంక్షేమానికి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు



**ప్రజాపక్షం/ తొర్రూరు :** ఓసీల సంక్షేమానికి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని తొర్రూరు ఓసీ జేఏసీ బాధ్యులు ముద్దం విక్రంరెడ్డి అన్నారు. ఓసీ జేఏసీ ఉమ్మడి వరంగల్ జిల్లా ఆధ్వర్యంలో హనుమకొండ ఆర్ట్స్ అండ్ కాలేజీలో నిర్వహించే ఓసీల సింహ గర్జన భారీ బహిరంగ సభకు ఆదివారం తొర్రూరు మండలంలోని పలు ప్రాంతాల నుంచి ఓసీ నాయకులు ప్రత్యేక వాహనాల్లో తరలి వెళ్లారు. ఈ సందర్భంగా విక్రంరెడ్డి మాట్లాడుతూ విద్య, ఉద్యోగ అవకాశాల్లో ఓసీలకు ఎస్సీ, ఎస్టీ, బీసీల మాదిరిగా ప్రత్యేక రిజర్వేషన్ అమలు చేయాలన్నారు. ఓపెన్ కెటగిరిలో అన్ని సామాజిక వర్గాలు పోటీ పడటం వల్ల ఓసీలకు అన్యాయం జరుగుతుందన్నారు. సామాజిక భద్రత కోసమే ఓసీల పోరాటమన్నారు. ఓసీలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింజేయాలన్నారు. ఓసీలకు ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఫత్తేపురం సర్పంచ్ ఇట్టె మాధవరెడ్డి, నాయకులు ప్రొద్దుటూరి గోరీశంకర్, మచ్చ సురేష్, లేగల వెంకటరెడ్డి, రావుల అనిల్‌రెడ్డి, సత్యనారాయణరెడ్డి, శ్యామ్‌సుందర్‌రెడ్డి, జక్కుల రామ్ రెడ్డి, అనుమాండ్ల సుధాకర్‌రెడ్డి, సోమిరెడ్డి, సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 2028లో జరిగే ఎన్నికల్లో ప్రధాన పార్టీలతో పోటీ



**ప్రజాపక్షం/భూపాలపల్లి :** రాష్ట్రంలో 2028 లో జరిగే జనరల్ ఎన్నికల్లో ప్రధాన పార్టీలతో బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) దీటుగా పోటీలో ఉంటామని, ఈ ప్రభుత్వాలు చేస్తున్న అక్రమాలను ఎండగడతామని బీఎస్పీ రాష్ట్ర కోఆర్డినేటర్ దాగిల్ల దయానంద రావు అన్నారు. ఆదివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రం లోని సివిల్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ భవన్ లో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో దయానందరావు పాల్గొన్నారు. సందర్భంగా బహుజన్ సమాజ్ పార్టీ జయశంకర్ జిల్లా అధ్యక్షుడిగా మురారి సదానందం తోపాటు ఇన్చార్జులుగా దూడ పాక జలంధర్, కొయ్యడ దామోదర్ ల ను ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర కోఆర్డినేటర్ మాట్లాడుతూ, రానున్న మున్సిపాలిటీ ఎన్నికలలో బిఆర్ బిఎస్పీ పార్టీ నుండి అన్ని వార్డులలో పోటీచేసి గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. బీఎస్పీ అధినేత బెహన్జి మాయావతి జన్మదినాన్ని పురస్కరించుకొని ఈనెల 15న భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల నుండి 6 జోన్లను ఏర్పాటు చేసి బహిరంగ సభకు జనసమీకరణను చేయాలని పార్టీ వర్గాలకు సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## పెద్దంపల్లి గ్రామంలో స్ట్రీట్ లైట్లతో వెలుగులు

**ప్రజాపక్షం/టేకుమట్ల :** మండలంలోని పెద్దంపల్లి గ్రామంలో ఎన్నో ఏండ్ల నుంచి చీకట్లలో ఉన్న గ్రామ ప్రజలకు నూతన గ్రామ సర్పంచ్ వ్యాసనవేణి శ్రీలేఖ సతీష్ రావు,వార్డు సభ్యులు గ్రామంలో స్ట్రీట్ లైట్లను ఏర్పటుచేసి గ్రామంలో వెలుతురులను విరజిమ్ముతు గ్రామ ప్రజల మన్నన పొందారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో ఉన్న ప్రజల సహకారంతో గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని వారు తెలిపారు. గ్రామ ప్రజలు స్ట్రీట్ లైట్లను ఏర్పటు చేసినందుకు గ్రామ ప్రజలు సర్పంచ్,పాలకవర్గ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు,గ్రామ పంచాయితి సిబ్బంది,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## సిపిఎం సీనియర్ నాయకులు ఓరుగంటి మల్లయ్య మృతి సమాజానికి తీరని లోటు

**ప్రజాపక్షం/టేకుమట్ల:** మండలంలోని వెల్లంపల్లి గ్రామానికి చెందిన సిపిఎం సీనియర్ నాయకులు ఓరుగంటి మల్లయ్య గౌడ్ అనారోగ్యంతో మృతి చెందడంతో అయాన భౌతికకాయం సిపిఎం ములుగు జిల్లా కార్యవర్గ సభ్యులు గుండెబోయిన రవిగౌడ్ పైన ఎర్రజెండా కప్పి నివాళులు అర్పించిన అనంతరం సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు గుండెబోయిన రవిగౌడ్ మాట్లాడుతూ ఓరుగంటి మల్లయ్య గౌడ్ ఉమ్మడి వరంగల్ జిల్లా నర్సంపేట తాలుకా నల్లబెల్లి మండలం లోని శనిగరం గ్రామంలో 40 సంవత్సరాల క్రితం మాజీ ఎమ్మెల్యే ఒంకర్ ఆధ్వర్యంలో తునికాకు కూలి రేట్లకోసం పార్టీ చేసిన అనేక పోరాటల్లో మల్లయ్య గౌడ్ కీలకంగా ప్రజలకోసం పని చేసేవారని అన్నారు.ఆయన ఆశయ సాధనకోసం పని చేస్తామని అన్నారు.

## కలెక్టరేట్‌లో ఘనంగా వడ్డె ఓబన్న జయంతి వేడుకలు

**ప్రజాపక్షం/భూపాలపల్లి :** స్వాతంత్ర్య పోరాటంలో వడ్డె ఓబన్న ప్రదర్శించిన ధైర్య సాహసాలు అనన్య సామాన్యమైనవని జిల్లా బిసి సంక్షేమ అధికారి ఇందిర తెలిపారు. ఆదివారం ఐడిఓసి కార్యాలయంలోని బిసి సంక్షేమ శాఖ అధికారి కార్యాలయంలో వడ్డే ఓబన్న జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వడ్డే ఓబన్న జయంతిని అధికారికంగా నిర్వహించుకోవడం సంతోషంగా ఉందని అన్నారు. బ్రిటిష్ పాలకులను గడగడలాడించిన స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డె ఓబన్న అని కొనియాడారు. ఓబన్న ఆనాడు ఆంగ్లేయులకు వ్యతిరేకంగా ఉయ్యాలవాడ నరసింహారెడ్డి జరిపిన సాయుధ పోరులో సైన్యాధ్యక్షుడిగా వీరోచిత పోరాటం చేశారని గుర్తు చేశారు. వడ్డె ఓబన్న ఆశయాల సాధన కోసం కృషి చేయడమే ఆయనకు నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ బిసి సంక్షేమ అధికారి క్రాంతి కిరణ్, వడ్డెర సగం జిల్లా అధ్యక్షులు దారంగి మంజుల, శివరాత్రి రమేష్, మిర్యాల మల్లయ్య, వడ్డెర సగం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బండి కట్టయ్య మృతి పార్టీలకతీతంగా నివాళులు

**ప్రజాపక్షం/నెక్కొండ:** నెక్కొండ పట్టణానికి చెందిన మోటార్ మెకానిక్ బండి కట్టయ్య మృతి చెందడంతో పట్టణం శోకసంద్రంలో మునిగింది. ఆయన పార్థీవదేహానికి రాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీల నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. భారత రాష్ట్ర సమితి తరుపున సీనియర్ నాయకులు, అడ్వకేట్ కొమ్ము రమేష్ యాదవ్ మృతదేహానికి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, యూత్ నాయకులు పాల్గొని ప్రగాఢ సానుభూతి తెలిపారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ తరుపున టిపిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి, నెక్కొండ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్‌రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఇదునూరి సాయికృష్ణ, ప్రధాన కార్యదర్శి కుసుమ చెన్నకేశవులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మృతదేహాన్ని సందర్శించి కుటుంబానికి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా ఇరు పార్టీల నాయకులు బండి కట్టయ్య సమాజంలో సేవాభావంతో జీవించిన వ్యక్తి అని కొనియాడుతూ, వారి కుటుంబానికి తాము అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ ఘటన నెక్కొండ పట్టణంలో పార్టీలకతీతమైన మానవత్వానికి నిదర్శనంగా నిలిచింది.

# వైన్ షాపులను తొలగించాలని విన్నవించుకున్నా పట్టించుకోని అధికారులు

## విద్యార్థులకు న్యాయం చేయాలని వేడుకుంటున్న గ్రామస్తులు



**ప్రజాపక్షం/నిజాంపేట్:** మండల కేంద్రం లోని శ్రీ దత్త సాయి వైన్స్ నిర్వాహకులు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడిపిస్తున్నారని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. జిల్లా పరిషత్ హై స్కూల్, ప్రాథమిక పాఠశాల, అంగన్వాడీ కేంద్రానికి అతి సమీపంలో ఉన్నందున చదువుకునే విద్యార్థులు రోడ్డుపై వెళ్లాలంటే తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. సాయంత్రం వేళ విద్యార్థులు రోడ్డుపై నడవాలంటే భయపడుతున్నారని మందుబాబులు మధ్యాన్ని సేవించి విద్యార్థులపై పడుతున్నారని పలువురు పేర్కొన్నారు. మయపాలన పాటించకుండా వైన్ షాపును ఉదయం ముందుగానే ఓపెన్ చేస్తున్నారని, రాత్రి పది దాటిన తర్వాత వైన్ షాపు బంద్ చేస్తున్నారని తెలిపారు. ఎక్సైజ్ అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా పట్టించుకోవడంలేదని మామూళ్ల మత్తులో ఎక్సైజ్ శాఖ ఉన్నదని అర్థమవుతుందన్నారు. పర్మిట్ రూములలో తినుబండారాలను అధిక రేటులకు అమ్ముతూ మందుబాబుల దగ్గర అధిక డబ్బులు వసూలు చేస్తున్నారని పరిమిట్ రూములు బార్లను అన్నారు. ఇట్టి విషయాన్ని పై ఎక్సైజ్ శాఖ అధికారులను వివరణ కోరగా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడిపించిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి వైన్ షాప్ యజమానులపై వెంటనే తగు చర్యలు తీసుకొని అక్కడి నుండి వైన్ షాపును తొలగించి వేరే స్థలంలో పెట్టే విధంగా తగు చర్యలు చేపట్టాలని మండల ప్రజలు వేడుకుంటున్నారు. లేనియెడల వైన్ షాప్ ముందర మహిళల చేత ధర్నా కార్యక్రమాలు చేపడతామని పేర్కొన్నారు.




# సమరయోధుడు ఓబన్న జయంతి వేడుకలు



**ప్రజాపక్షం/శివ్వంపేట:** శివ్వంపేట మండలం గోమారం గ్రామంలో వడ్డె రాజుల ముద్దుబిడ్డ స్వాతంత్ర్య సమరయోధుడు రేనాటి వీరుడు శ్రీవడ్డె ఓబన్న 219 జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. నర్సాపూర్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ ఛైర్మన్ పెద్దపట్లోరి మాధవరెడ్డి, గోమారం సర్పంచ్ కుమ్మరి హైమావతి ఆంజనేయులు, మాజీ ఎంపీటీసీ దొంతిరెడ్డి నర్సింహారెడ్డి, వార్డు సభ్యులు వేణుగోపాల్‌రెడ్డి, దొంతిరెడ్డి శ్రీధర్‌రెడ్డి, కాముని శ్రీనివాస్, కుంటి శ్రీనివాస్, కుంట నర్సింగ్, వడ్డెరి సహదేవ్, వడ్డెరి ప్రసాద్, వడ్డెరి యాదగిరి, వడ్డెరి మహేశ్, వడ్డెరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# నేడుప్రజావాణి కార్యక్రమం రద్దు

## జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

**ప్రజాపక్షం/సంగారెడ్డి:** ఈ నెల 12వ తేదీ (సోమవారం) నిర్వహించాల్సిన ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ఒక ప్రకటనలో తెలిపారు. మున్సిపల్ ఎన్నికల సన్నాహక పనులు , ఇతర ముఖ్యమైన అదికారిక కార్యకలాపాలలో జిల్లా స్థాయి అదికారులు నిమగ్నమై ఉన్న నేపథ్యంలో ఈ నెల 12 నిర్వహించాల్సిన ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు ఆమె వెల్లడించారు. ఇట్టి విషయాన్ని జిల్లా ప్రజలు గమనించి సహకరించాలని కలెక్టర్ కోరారు.

# నేషనల్ హైవే ఫ్లైఓవర్ బ్రిడ్జిపై పోతున్న ఆర్టీసీ బస్సులు

## స్పందించని హైదరాబాద్ 2 డిపో మేనేజర్




**ప్రజాపక్షం/అల్లాదుర్గం:** అల్లాదుర్గం నేషనల్ హైవే బ్రిడ్జలపై బస్సులు వెళ్తున్నప్పటికీ ప్రయాణికులు ఇబ్బంది పడుతుంటే ఆర్టీసీ అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదు. తెలంగాణ ప్రభుత్వం మహాలక్ష్మి పథకం ఏర్పాటు చేసిన తర్వాత మహిళ ప్రయాణికుల ఆదరణ తిరగడంతో ప్రయాణికులు తమ గమ్యస్థానాలకు, వివిధ పనుల నిమిత్తం అల్లాదుర్గం ఐబి చౌరస్తా నుండి వివిధ మండలాల నుండి నిత్యం వందలాది మంది ప్రయాణికులు వెళ్తుంటారు. ఎప్పుడూ రద్దీగా ఉండే ఈ చౌరస్తాలో హైదరాబాద్ 2 డిపో కు చెందిన ఆర్టీసీ బస్సులు అల్లాదుర్గం సర్వీస్ రోడ్డు నుండి వెళ్లకుండా ఫ్లైఓవర్ బ్రిడ్జి పైనుండి బస్సులు వెళ్తున్నాయని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వం మహిళలకు ఉచితంగా ఆర్టీసీ బస్సులు నడుపుతుండడంతో ఈ పథకాన్ని మహిళలు ఉపయోగించుకుంటున్నారు. ఐబి చౌరస్తా నుండి వట్టిపల్లి, రేగొడ్, తో పాటు అల్లాదుర్గం మండలం నుండి ఆయా గ్రామాల ప్రజలు ఈ చౌరస్తా నుండి ప్రయాణిస్తుంటారు. నిత్యం రద్దీగా ఉండే ఐబి చౌరస్తాలో బస్సులు ఫ్లైఓవర్ నుండి వెళ్తుండడంతో ప్రయాణికులు గంటల తరబడి బస్సుల కోసం ఎదురు చూడవలసి వస్తుందని వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. హైదరాబాద్ 1 హైదరాబాద్, డిపో2 మేజర్ కు వివరణ కోరెందుకు ప్రయత్నించగా స్పందించకపోవడం విడ్డూరం ఆర్టీసీ ఎండి స్పందించి ఫ్లైఓవర్ నుండి వెళ్లకుండా ఐబి చౌరస్తా సర్వీస్ రోడ్ల నుండి వెళ్లేలా చూడాలని ఆయా మండలాల ప్రయాణికులు కోరుతున్నారు.

# చంటీస్ చికెన్ షాప్ ప్రారంభోత్సవం



**ప్రజాఫక్షం/సంగారెడ్డి:** పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని గౌతమ్ నగర్ కాలనీలో నూతనంగా ప్రారంభమైన చంటీస్ చికెన్ షాప్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బీఆర్‌ఎస్ నాయకులు ఎమ్‌డిఆర్ ఫౌండేషన్ కో ఫౌండర్ మాద్రి వృథ్వీరాజ్ పాల్గొని షాప్ యజమానికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వృథ్వీరాజ్ మాట్లాడుతూ యువత స్వయం ఉపాది దిశగా ముందుకు రావడం అభినందనీయమని అన్నారు. ఇలాంటి వ్యాపారాలు ప్రాంత అభివృద్ధికి తోడ్పడడమే కాకుండా ఉపాది అవకాశాలను కూడా పెంచుతాయని తెలిపారు. వ్యాపారంలో నాణ్యత, శుభ్రతకు ప్రాధాన్యత ఇస్తూ వినియోగదారుల నమ్మకాన్ని సంపాదించాలని యజమానికి సూచించారు. చంటీస్ చికెన్ షాప్ విజయవంతంగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.

# ఎమ్మెల్యే జిఎంఆర్‌ను కలిసిన పటాన్‌చెరు తహసీల్దార్



**ప్రజాపక్షం/పటాన్‌చెరు:** పటాన్చెరు నియోజకవర్గం పటాన్చెరు మండల తహసీల్దారుగా బదిలీపై వచ్చిన హరిబాబు శనివారం సాయంత్రం పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్‌రెడ్డి క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో పనిచేయాలని ఎమ్మెల్యే జిఎంఆర్ సూచించారు.

# రూ. 50 లక్షల వేతనం వదులుకొని ప్రజాసేవలోకి

## తాత స్ఫూర్తితో సేవా కార్యక్రమాల కొనసాగింపు



**ప్రజాపక్షం/గజ్వేల్:** రూ.లక్షల వేతనం వదులుకొని రాజకీయాలకు అతీతంగా సేవలందిస్తూ... తాత, తండ్రి స్ఫూర్తితో సేవా కార్యక్రమాలు కొనసాగిస్తూ వస్తున్న యువ నేత ఎన్సీ సంతోష్ గుప్త వచ్చే మున్సిపల్ ఎన్నికల్లో అరంగేట్రం చేసేందుకు రంగం సిద్ధం చేసుకున్నారు. గత దశాబ్ద కాలంగా గజ్వేల్ ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ ఒక సంస్థ ద్వారా సేవలందిస్తూ వస్తుండగా, తాత దివంగత రాజయ్య గుప్త, తండ్రి తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ రాజమౌళి గుప్తల స్ఫూర్తితో వారి ఆశయ సాధనకు ఎన్నికల బరిలో దిగుతున్నట్లు ప్రకటించారు. పదవులు అధికారం కోసం కాకుండా బాధ్యతగా భావించే తమ కుటుంబ లక్ష్యం పేదల సంక్షేమమని స్పష్టం చేశారు. ఇప్పటికే యువతలో మంచి క్రేజీ ఉన్న సంతోష్ గుప్త గజ్వేల్ ప్రజలకు చిరపరిచితుడు కాగా, పేదల కష్టసుఖాలు, శుభ, అశుభ కార్యాలలో తన వంతు సహకారం అందిస్తూ ప్రజల మన్ననలు, ప్రేమానురాగాలు పొందుతున్న ఆయనకు చక్కటి భవిష్యత్తు ఉందని పలువురు స్పష్టం చేస్తుండగా, ఇప్పటికే గజ్వేల్ మున్సిపల్ పరిధిలోని వార్డులపై అవగాహన ఉన్నట్లు చెప్పారు. గత ఐదేళ్ల కాలంలో తన తండ్రి రాజమౌళి గుప్తకు సంపూర్ణ సహకారం అందిస్తూ వార్డులలో మౌలిక వసతులు, త్రాగునీరు, విద్యుత్ తదితర సమస్యల పరిష్కారంలో ముందుండగా, వ్యక్తిగత పథకాలను వర్తింపజేసి పేదలకు చేరువైనట్లు సంతోష్ గుప్త పేర్కొన్నారు. ముఖ్యంగా గజ్వేల్ సమగ్రాభివృద్ధి కోసం రూ. 50 లక్షల వేతనం వదులుకొని ప్రజాసేవలోకి వస్తున్నట్లు వివరించారు.

# నీటి సమస్యను పరిష్కరించాలని ఎమ్మెల్యేను కోరిన గ్రామ సర్పంచ్



**ప్రజాపక్షం/సదాశివపేట:** సదాశివపేట మండలం ముబారక్ పూర్ గ్రామంలో తాగునీటి సమస్య పరిష్కరించాలని సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ కు ముబారక్ పూర్ గ్రామ సర్పంచ్ గ్రామస్తులతో కలసి వినతి పత్రం అందజేశారు. మంజీరా నది గ్రామానికి దగ్గరలో ఉన్న త్రాగడానికి నీళ్లు మాత్రం అందడం లేదని ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. గ్రామంలో డ్రైనేజ్ రోడ్లు , మంజూరు చేయాలని ఎమ్మెల్యేను కోరారు. సానుకూలంగా స్పందించి ఎమ్మెల్యే గ్రామాల అభివృద్ధికి తన పూర్తి మద్దతు సహకారం ఉంటుందన్నారు.

బిచ్కుంద పీఠాధిపతి సోమలింగ శివాచార్య

# అర్ఇటిక్యాల వైభవంగా శాంతప్ప మహారాజ్ ఆరాధన ఉత్సవాలు

**ప్రజాపక్షం/రేగోడ్:** మండలం కేంద్రంలో శ్రీశ్రీ శాంతప్ప మహారాజు గారి 69వ వార్షికోత్సవ మహోత్సవాలు వైభవంగా నిర్వహించడం జరిగింది ప్రత్యేక పూజలు భజన నిర్వహించడం జరిగింది బిచ్కుంద పీఠాధిపతి సోమలింగ శివాచార్య మాట్లాడుతూ స్త్రీలు సాంప్రదాయ పరాంగా బొట్టు గాజులు ధరించుకొని ఉండాలని అన్నారు మహాకౌలాస్ పీఠాధిపతి మల్లికార్జున శివచార్య మహాస్వామి మల్లన్న గుట్ట మహారాజ్ బసవలింగ అవధూత మహారాజ్ దుద్యాల సర్వేశ్వరపురం మహారాజ్ అంబికా శివయోగి స్వాచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# శక్తిపీఠంలో జడ్జి పూజలు



**ప్రజాపక్షం/శివ్వంపేట:** మండల కేంద్రమైన శివ్వంపేటలోని శ్రీబగలాముఖి శక్తిపీఠంలో ఆదివారం నర్సాపూర్ కోర్టు జడ్జి హేమలత ప్రత్యేక పూజలు చేసి అమ్మవారిని దర్శించుకున్నారు. వారికి శక్తిపీఠం వ్యవస్థాపకులు శాస్త్రుల వెంకటేశ్వరశర్మ తీర్థప్రసాదాలు అందజేసి అమ్మవారి శక్తిపీఠం వైశిష్టాన్ని తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంట పలువురు ఉన్నారు.

# నాలుగు మున్సిపాలిటీలను కైవసం చేసుకోవాలి

## మెదక్ జిల్లాలో పార్టీని బలోపేతం చేయాలి



**ప్రజాపక్షం/నర్సాపూర్:** మెదక్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపితం చేయాలని మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ కు, మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. మంగళవారం హైదరాబాద్ లోని ముఖ్యమంత్రి నివాసంలో మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ లు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆంజనేయులు గౌడ్ మాట్లాడుతూ, మెదక్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడమే కాకుండా మెదక్ జిల్లాలో ఉన్న మెదక్, నర్సాపూర్, తూప్రాన్, రామాయంపేట మున్సిపాలిటీలను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకునేలా కష్టపడి పని చేయాలని ముఖ్యమంత్రి తమకు సూచించినట్లు ఆంజనేయులు గౌడ్ తెలిపారు. మున్సిపాలిటీ ఎన్నికల వ్యాహం పార్టీ శ్రేణుల సమన్వయం వంటి అంశాలపై సమగ్రంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తమతో చర్చించినట్లు తెలిపారు.

## ఉపసర్పంచ్‌ని పరామర్శించిన ఎమ్మెల్యే



**ప్రజాపక్షం/ఆత్మకూరు:** ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఆత్మకూరు ఉప సర్పంచి భాష బోయిన పైడి ని పర్కాల మాజీ ఎమ్మెల్యే చల్ల ధర్మారెడ్డి ఆదివారం రోజున పరామర్శించారు. అతని యొ క్క బాగోగులను అడిగి తెలుసుకున్నారు. పరామర్శించిన వారిలో ఆత్మకూరు బిఆర్ఎస్ నాయకులు ఉన్నారు..

## సిసిఆర్బిని తనిఖీ చేసిన పోలీస్ కమిషనర్



**ప్రజాపక్షం/వరంగల్ క్రైమ్ :** వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలోని సిసిఆర్బీ కార్యాలయాన్ని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ శనివారం సాయంత్రం తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో భాగంగా పోలీస్ కమిషనర్ సెక్షన్ల వారిగా పోలీస్ సిబ్బంది నిర్వహిస్తున్న విధుల వివరాలతో పాటు, వారు నిర్వహిస్తున్న రికార్డులు, అందులో నమోదు చేసిన వివరాలను సంబంధిత సంబంధిత సెక్షన్ సిబ్బంది అడిగి తెలుసుకున్నారు. ఈ తనిఖీల్లో పోలీస్ కమిషనర్, రౌడీ షీట్లు, జైల్ రిలీజ్, ఎస్సీ, ఎస్.టి, మిస్సింగ్, యంసిఆర్ , విచారణలు, చోరీ కేసులు, రోడ్డు ప్రమాదాలు, నేరాలు,మహిళలపై నేరాలకు సంబంధించి రికార్డుల నిర్వహణపై పోలీస్ కమిషనర్ పరిశీలించారు. ఈ తనిఖీల్లో అదనపు డీసీపీ రవి, ఏసీపీలు డేవిడ్ రాజు, జనార్ధన్ రెడ్డి, ఇన్స్ స్పెక్టర్లు శ్రీనివాస్, సంజీవ్, మల్లయ్య, ప్రవీణ్ కుమార్, శ్రీనివాస్ రావు తో సిసి ఆర్బీ విభాగం ఎస్.ఐలు పాల్గొన్నారు.

## పోచంపల్లిని సన్మానించిన జర్నలిస్టులు.



**ప్రజాపక్షం/నడికూడ :** నడికూడ మండలం వరికోల్ గ్రామానికి చెందిన గ్రామ అభివృద్ధి ప్రదాత అందరివాడు పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి ఇటీవల శాసన మండలిలో,బీఆర్ఎస్ పార్టీ శాసనమండలిపక్ష ఉప నేతగా (డిప్యూటీ ఫ్లోర్ లీడర్ ) నియమితులైన సందర్భంగా మండల జర్నలిస్టులు కలిసి శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా వారు జర్నలిస్టుల సమస్యలు ఆయన దృష్టికి తీసుకెళ్లగా త్వరలో జరగనున్న శాసన మండలిలో ఆ విషయాలను ప్రస్తావిస్తాననీ, జర్నలిస్టులకు అన్ని విధాలుగా సహాయ సహకారలన్నీ ఉంటాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు నారగాని రమేష్, గడ్డం బాలరాజు, మహమ్మద్ జమాలుద్దీన్, బెజ్జంకి రాజేందర్, తాళ్ళ రవి, రజనీకాంత్, భాస్కర్ పాల్గొన్నారు.

# ఘనంగా వడ్డే ఓబన్న 219వ జయంతి

### ఓబన్న చిత్ర పటానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించిన ఎమ్మెల్యే నాయిని



**ప్రజాపక్షం/కాజీపేట :** వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని కాజీపేట చౌరస్తాలో వడ్డే ఓబన్న 219వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి హాజరై వడ్డే ఓబన్న చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ వడ్డే ఓబన్న కేవ లం ఒక వ్యక్తి మాత్రమే కాదని, అణగారిన వర్గాల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన మహనీయుడని అన్నారు. కష్టజీవుల హక్కుల కోసం, సమాజంలో సమానత్వం, న్యాయం కోసం తన జీవితాన్ని అంకితం చేసిన యోధుడు వడ్డే ఓబన్న అని పేర్కొన్నారు. అప్పటి కాలంలోనే అన్యాయాలకు ఎదురు నిలబడి, వడ్డే (వడ్డెర) కులస్థుల సమస్యలను ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లిన గొప్ప నాయకుడని తెలిపారు. విద్య, ఉపాధి, గౌరవమే నిజమైన అభివృద్ధి అని చాటి చెప్పిన నాయకుడు వడ్డే ఓబన్న అని, ఇలాంటి మహనీయుల జయంతులను కేవలం పూలమాలలతో ముగించకుండా, వారి ఆశయాలను జీవితాల్లో, పాలనలో అమలు చేసినప్పుడే వారికి నిజమైన నివాళి అవుతుందని ఎమ్మెల్యే అన్నా రు. ప్రజా ప్రభుత్వంలో భాగంగా, ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి నాయకత్వంలో వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం, వడ్డే సమాజం అభివృద్ధి కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని తెలిపారు. . అలాగే వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో వడ్డే సమాజానికి సంబంధించిన సమస్యలను ప్రత్యేక దృష్టితో పరిష్కరించేందుకు తాను ఎప్పుడూ మీతో పాటు ఉంటానని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వడ్డే సంఘ నాయకులు, కాంగ్రెస్ నా యకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## సామాజిక న్యాయ వేదిక క్యాలెండర్ ఆవిష్కరణ



**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** హన్మకొండ ప్రెస్ క్లబ్ లో సామాజిక న్యాయ వేదిక రాష్ట్ర అధ్యక్షులు ఏష బోయిన సాంబయ్య యాదవ్ అధ్యక్షతన రాష్ట్ర కమిటీ, జిల్లా కమిటీ, జాతీయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్యాలెండర్‌ను సామాజిక న్యాయ వేదిక నాయకులు గౌరవ అధ్యక్షులు డాక్టర్ భగీరథ్ తో కలిసి ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ భగీరథ్ మాట్లాడుతూ వైద్యం లోనూ సామాజిక న్యాయం జరుగాలన్నారు. ఆరోగ్యశ్రీలో దీర్ఘకాల రోగులను కూడా చేర్చి న్యాయం చేయాలని డాక్టర్ భగీరథ్ తెలిపారు. ప్రజాక్షేమం కోసం పాలన చేస్తున్న ప్రభుత్వంలో అట్ట డుగు వర్గాల ప్రజలకు సంపూర్ణ న్యాయం జరుగాలని కోరారు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షు లు ఏష బోయిన సాంబయ్య యాదవ్, రాష్ట్ర ప్రధాన సలహాదారు భూపాల్ రావు, జాతీయ నాయకులు, సీకేఎం కాలేజి రిటైర్డ్ ప్రొఫెసర్ డాక్టర్ మండల సాంబయ్య, ఎంఆర్ పి ఎస్ జాతీయ అధికార ప్రతినిధి మంద కుమార్ మాదిగ, వడ్డెర న్యాయ వేదిక జాతీయ అధ్యక్షులు ఎల్లన్న, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు లింగ య్య, గట్ల రాజన్న, పద్మశాలి న్యాయ వేదిక రాష్ట్ర అధ్యక్షులు ఎల్లయ్య, న్యాయ వేదిక రాష్ట్ర అధ్యక్షులు టి వీరబాబు, కుల న్యాయ వేదిక నాయకులు అచ్చ వినోద్ కుమార్, న్యాయ వేదిక వరం గల్ జిల్లా అధ్యక్షులు సంగ వెంకట్రాజం, హన్మకొండ జిల్లా అధ్యక్షులు దామెరుప్పుల శంకర్, భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు జున్ను సదయ్య యాదవ్, దేవనకుమార్‌యాదవ్, గ్రేటర్ వరంగల్ అధ్యక్షులు జున్ను సదానందం యాదవ్, రవి యాదవ్, లంబాడి న్యాయ వేదిక రాష్ట్ర అధ్యక్షులు దేవా, రజక న్యాయ వేదిక రాష్ట్ర అధ్యక్షులు శేఖర్, పరమానందం, మహిళా నాయకురాలు పబ్బ ఉమా రాజేందర్, జోడుముంతల అనితా నాయకులు పాల్గొన్నారు.

## రక్తదానం చేయండి... ప్రాణాలు కాపాడండి...

### సర్పంచ్ బండి వనజ కళాధర్



**ప్రజాపక్షం, కమలాపూర్ :** మండలంలోని గూడూరు గ్రామంలో స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకోని నిర్వహించిన మెగా స్వచ్ఛంద రక్తదాన శిబిరానికి విశేశ స్పందన లభించింది. గ్రామంలోని పాత హైస్కూల్ ఆవరణలో గ్రామ ఉద్యోగులు, యువత, జీవన్ బ్లడ్‌బ్యాంక్ (హన్మకొండ) సహకారంతో ఈ రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన గ్రామ సర్పంచ్ బండి వనజ కళాధర్ మాట్లాడుతూ... రక్తదానం చేయడం వల్ల ఒక నిండు జీవితాన్ని కాపాడవచ్చన్నారు. అత్యవసర పరిస్థితుల్లో రక్తం అవసరమైన వారికి అందించడమే ఈ శిబిరం ప్రధాన ఉద్దేశ్యమని తెలిపారు. ప్రపంచంలో ఇప్పటి వరకు రక్తానికి ప్రత్యామ్నాయం లేదని, దాతలు మాత్రమే రక్తాన్ని సేకరించి ప్రాణాలను కాపాడగలమని పేర్కొన్నారు. 35మంది స్వచ్ఛందంగా రక్తదానం చేయగా, వారి సేవలను సర్పంచ్ ప్రత్యేకంగా అభినందించి కృతజ్ఞతలు తెలిపారు. ఆరోగ్యవంతులైన ప్రతిఒక్కరు మూడు నెలలకోసారి రక్తదానం చేయాలని వారు కోరారు. అనంతరం యువతకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ రక్తదాన శిబిరానికి బ్లడ్ మోటివేటర్ కానిస్టేబుల్ కన్నెరాజు, జక్కురజనీకాంత్, భయగాని సుమంత్, గాజుల నరేష్, గుడికందుల సురేష్, కొమ్ము నాగరాజ్, రమేష్, రాజు, శ్రీధర్, నాగరాజుపాల్గొన్నారు.

## రాష్ట్రంలో జిల్లాలను కుదించడం అవాస్తవం

**ప్రజాపక్షం/గజ్వేల్ :** రాష్ట్రంలో జిల్లాలను కుదించే ఆలోచన ప్రభుత్వానికి ఉన్నట్లు జరుగుతున్న ప్రచారంలో ఎంతమాత్రం వాస్తవం లేదని గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి స్పష్టం చేశారు. పరిపాలన సౌలభ్యం కోసం గతంలో కొత్త జిల్లాలు ఏర్పాటు కాగా, అవి యధావిధిగా కొనసాగుతాయని అన్నారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిపై వస్తున్న నిరాధార వార్తలు తగదని స్పష్టం చేస్తూ గత నాలుగు దశాబ్దాల కాలంగా పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా వారు ముందుకు సాగినట్లు గుర్తు చేశారు. అయితే కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి కొన్ని సంఘటనలు అపాదిస్తూ వ్యక్తిగత జీవితాన్ని రాజకీయంగా దెబ్బతీసే చర్యలు ఎవరు ప్రోత్సహించినా మంచిపద్ధతి కాదని హెచ్చరించారు. కష్టపడి అంచెలంచెలుగా ఎదిగిన కోమటిరెడ్డి వెంకటరెడ్డి మహావృక్షమని అన్నారు. సోషల్ మీడియాను అడ్డం పెట్టుకొని కొంతమంది తమకు నచ్చని వారిపై దుష్ప్రచారం చేస్తూ అడ్డగోలు వ్యవహారం నడిపిస్తుండగా, వారి తీరుకు కాలమే బుద్ధి చెబుతుందని వివరించారు.

## ఒసిల డిమాండ్లను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తా



ఒసి సింహగర్జనలో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

**ప్రజాపక్షం/హనుమకొండ :** ఒసిల డిమాండ్లను, కోర్కెలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడానికి కృషి చేస్తానని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. హనుమకొండ జిల్లా కేంద్రంలో ఓసి జేఏసీ తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం ఆర్ట్ అండ్ సైన్స్ కళాశాల మైదానంలో నిర్వహించిన సింహ గర్జన సభకు హనుమకొండ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని వర్గాలు, అన్ని కమ్యూనిటీల సమావేశాలకు హాజరవుతున్నామని, అదే విధంగా ఒసిల సమస్యలు, కోరికలను కూడా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లేందుకు తాను కట్టుబడి ఉన్నానని హామీ ఇచ్చారు. ఓసీల న్యాయమైన డిమాండ్లపై ప్రభుత్వ స్థాయిలో చర్చ జరగేలా ప్రయత్నిస్తానన్నారు. క్రిమిలేయర్ ప్రవేశపెట్టి దాన్ని ఆమోదిస్తే అన్ని కులాలలో అన్ని వర్గాలకు అన్ని కమ్యూనిటీలకు సరైన న్యాయం జరుగుతుందని శాసనసభ్యులు రాజెందర్ రెడ్డి అన్నారు. ఈ సభలో మాజీ శాసనసభ్యులు టి. రాజేశ్వరరావు మాట్లాడుతూ ఎవరు దేశవ్యాప్తంగా కోరుకున్న ప్రధాని నరేంద్ర మోడీ ఈబిసి ప్రవేశపెట్టి దేశవ్యాప్తంగా ఒసిలకు కొంత ఊరట కల్పించారని అన్నారు.ఈ కార్యక్రమంలో ఒసి, జెఎసి కన్వీనర్ గోపు జైపాల్ రెడ్డి, గంగు ఉపేంద్రశర్మ, దుబ్బ శ్రీనివాస్, నాయకులు, వివిధ జిల్లాల ప్రతినిధులు, పెద్ద సంఖ్యలో ఒసి సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## కార్మికుల హక్కులను కాలరాసేలా కేంద్ర ప్రభుత్వ వైఖరి

### మాజీ ఎంపి బోయినపల్లి వినోద్ కుమార్




**ప్రజాపక్షం/హనుమకొండటౌన్ :** కార్మికుల హక్కులను కాలరాసేలా కేంద్ర ప్రభుత్వ వైఖరి ఉందని బీఆర్ఎస్ నాయకులు, మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు. ఆదివారం హనుమకొండ బాలసముద్రం లోని బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో మాజీ ప్రభుత్వ చీఫ్ విప్ దాస్య వినయ్ భాస్కర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఉద్యోగ కార్మిక హక్కుల సదస్సులో వినోద్‌కుమార్ మాట్లాడుతూ.. ఎన్నో పోరాటాల ద్వారా సాధించుకున్న 44 కార్మిక చట్టాలను రద్దు చేసి కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లను తీసుకువచ్చి కార్మికులకు తీవ్రంగా అన్యాయం చేసే విధంగా వ్యవహరిస్తున్న తీరును అందరూ ప్రశ్నించాలన్నారు.ఫిబ్రవరి 12న దేశంలోని ప్రధాన కార్మిక సంఘాలు ఇచ్చిన సమ్మెకు రాష్ట్రంలోని కార్మిక సంఘాలన్నీ మద్దతు ఇచ్చి పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. వ్యవసాయ కార్మికులకు క్షమాపణ చెప్పి పార్లమెంటులో ఆమోదపరిచిన బిల్లులను ఏ విధంగా రద్దు చేసుకున్నారో అదే విధంగా ఈ కార్మిక చట్టాలను సైతం వెనక్కి తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. బిఆర్‌టియు రాష్ట్ర అధ్యక్షుడు రాంబాబు పాల్గొన్నారు.

## స్వర్గం రవిని పరామర్శించిన ప్రణవ్

**ప్రజాపక్షం/కమలాపూర్:** హైదరాబాద్ సైనిక్‌పురిలో ప్రముఖ వ్యాపారవేత్త కాంగ్రెస్ సీనియర్ నాయకులు స్వర్గం రవి తల్లి సరోజ దశదిన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ బాబు పాల్గొని ఆమె చిత్రపటానికి పుష్పాంజలి అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వీరి వెంట కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ తౌటం ఝాన్సీ రవీందర్, గ్రామ సర్పంచ్ ముండేద్దుల నాగరాజు, మండల కాంగ్రెస్ బిసి సెల్ అధ్యక్షులు కొండ రమేష్ గౌడ్, గాజుల శ్రీనివాస్, బొల్లపల్లి రవి, గ్రామస్థులు కాంగ్రెస్ పార్టీ నాయకులు హజరయ్యారు.

## సర్పంచ్‌లకు సన్మానం



**ప్రజాపక్షం/నర్సాపూర్:** నర్సాపూర్ మండల పరిధిలోని అచ్చంపేట సర్పంచ్ గా తుల్చమ్మ బిక్షపతి, హైమద్ నగర్ సర్పంచ్‌గా మధుకర్ రెడ్డి ఎన్నిక కావడం పట్ల ఆదివారం ఎస్ఎస్ సి బ్యాచ్ కు చెందిన స్నేహితులు సర్పంచ్‌లుగా ఎన్నికైన వారిని శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు. పదవ తరగతి చదువుతూ రాజకీయంలో సర్పంచులుగా కావడం ఎంతో అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో అశోక్, ఆనంద్, వెంకటేష్, ఆంజనేయులు, భాస్కర్, మానేయ్య, నాగభూషణం, నవీన్ గుప్తా, ఇతర మిత్రులు పాల్గొన్నారు.

## రాంపూర్‌లో క్రికెట్ టోర్నమెంట్



ప్రజాపక్షం/నిజాంపేట్ : క్రీడాకారులకు ప్రోత్సాహంగా క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం జరిగిందని గ్రామ సర్పంచ్ పోన్నబోయిన ప్రవీణ్ అన్నారు. నిజాంపేట మండలం రాంపూర్ గ్రామంలో ఆదివారం క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించి ప్రథమ బహుమతి రూ.10,016, ద్వితీయ బహుమతి రుద్రారం సతీష్ రూ.5,016 ప్రోత్సాహకంగా బహుకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, క్రీడల ద్వారా మానసికంగా, శారీరకంగా దృఢంగా ఉంటామని పేర్కొన్నారు. యువత క్రీడలపై మోగ్గు చూపాలని పిలుపునిచ్చారు.

## క్రికెట్ కిట్ల పంపిణీ

ప్రజాపక్షం/రేగోడ్: మండల కేంద్రంలోని అర్ ఇటిక్యాల గ్రామంలో మండల బిజెపి ఉపాధ్యక్షుల శివ కుమార్ ఆధ్వరంలో క్రికెట్ కిట్టు పంపిణీ చేశారు అనంతరం వారు మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసాని కలిగాస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ పోచయ్య, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## దేవులపల్లి సర్పంచ్‌కు సన్మానం



**ప్రజాఫక్షం/హత్నూర :** హత్నూర మండం లోని దేవులపల్లి గ్రామ సర్పంచ్ బ్యాగరి మల్లేశంను హత్నూర మండల కళాకారుల సంఘం అధ్యక్షుడు పరమేశుల కృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ బ్యాగరి మల్లేశం కళాకారు సంఘం అధ్యక్షుడు పరమేశుల కృష్ణ ఆధ్వర్యంలో తనను సన్మానించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. తన మీద నమ్మకంతో సర్పంచ్‌గా గెలిపించినందుకు గ్రామ ప్రజలకు, విద్యావంతులకు, ఉద్యోగస్తులకు , యువకులకు కృతజ్ఞతలు తెలియజేశారు. స్థానిక ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి సహకారంతో గ్రామాభివృద్ధికి కృషి చేస్తా అన్నారు. ఈ కార్యక్రమంలో వరిగుంతం నర్సింలు, మన్నె మహేష్‌కుమార్, కండగళ్ల శ్రీనివాస్, మల్లేశం, స్వామి తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలతో మానసిక ఉల్లాసం

### క్రీడలు, క్రీడాకారులను ప్రోత్సహిస్తా..
### ఎంఎల్‌ఎ డా.కవ్వంపల్లి సత్యనారాయణ




ప్రజాపక్షం/బెజ్జంకి: క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహద పడతాయని, క్రీడలను, క్రీడాకారులను ప్రోత్సహిస్తానని మానకొండూర్ ఎంఎల్ఎ, కాంగ్రెస్ పార్టీ ఎస్‌సి విభాగం అధ్యక్షులు డా.కవ్వంపల్లి సత్యనారాయణ పేర్కొన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వారు హాజరై స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడల వల్ల దేహదారుఢ్యంతో పాటు క్రమశిక్షణ, క్రీడాస్ఫూర్తి అలవడుతుందన్నారు. ఈ రోజుల్లో విద్యార్థులు, యువకులు సెల్ ఫోన్‌లు పట్టుకుని వాట్సాప్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్‌లలో చాట్ చేస్తూ సమయాన్ని వృథా చేస్తున్నారని అన్నారు.వాటి జోలికి వెళ్లకుండా క్రీడలపై మక్కువ పెంచేలా కృషి చేయాలని సూచించారు. 40 ఏళ్లుగా జిల్లా స్థాయి క్రికెట్ పోటీలను నిర్వహిస్తున్న నిర్వాహకులను అభినందించారు.ఈ కార్యక్రమంలో ఎఎంసి ఛైర్మెన్ పులి కృష్ణ, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు ముక్కీస రత్నాకర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఒగ్గు దామోదర్, బెజ్జంకి, గూడెం గ్రామాల సర్పంచ్‌లు బొల్లం శ్రీధర్, గూడెల్లి శ్రీకాంత్, నాయకులు బైర సంతోష్, అక్కరవేణి పోచయ్య, పులి సంతోష్ గౌడ్,చిలువేరు శ్రీనివాస్ రెడ్డి, వివిధ ప్రజా సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన విశ్వకర్మలకు ప్రభుత్వ పథకాలు

### విశ్వకర్మల సమస్యలు
### సిఎం దృష్టికి తీసుకెళ్తా: ఎంఎల్‌ఏ నాయిని



**ప్రజాపక్షం/ఖిలా వరంగల్ :** విశ్వకర్మల సమస్యలు సిఎం దృష్టికి తీసుకెళ్తానని వరంగల్ పశ్చిమ ఎంఎల్ఎ నాయిని రాజేందర్ రెడ్డి పేర్కొన్నారు. వరంగల్‌లోని కీర్తి గార్డెన్స్‌లో విశ్వబ్రహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘం సర్వసభ్య సమావేశం ఆదివారం ఘనంగా జరిగింది. విశ్వకర్మ భగవాన్ పూజతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇటీవల స్వర్గస్తులైన విశ్వబ్రహ్మణులకు సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా పశ్చిమ ఎంఎల్ఎ నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ విశ్వబ్రహ్మణులకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని పేర్కొన్నారు. అర్హులైన వారికి ప్రభుత్వ పథకాలు అందజేస్తామని వివరించారు. విశ్వబ్రహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎర్రోజు బిక్షపతి చారి మాట్లాడుతూ విశ్వబ్రహ్మణ కుల వృత్తులపై జరగుతున్న దోపిడిని అరికట్టాలని డిమాండ్ చేశారు. వృత్తి భద్రత కల్పించాల్సిందిగా ప్రభుత్వాన్ని కోరారు. విశ్వబ్రహ్మణ వృత్తికి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి పాలక మండలి నియామకం చేయాలన్నారు. ప్రభుత్వం స్పందించకుంటే ఉద్యమబాట పడతామని హెచ్చరించారు. విశ్వబ్రహ్మణ కుల బంధువుల అభిప్రాయాలను సేకరించి, భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తామని తెలిపారు. రాబోయే రోజుల్లో విశ్వబ్రహ్మణుల హక్కుల సాధన కోసం ప్రత్యేక సమావేశాలు నిర్వహిస్తూ, జాతి అభివృద్ధి దిశగా ముందుకు సాగుతామని ప్రకటించారు. ఈ సమావేశంలో మానుకోట మాజీ ఎంఎల్ఎ బండి పుల్లయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు నౌండ్ల సంతోష్ చారి, నందిపేట రవీంద్ర చారి, తల్లోజు చెన్నయ్య చారి, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ భాస్కరాచారి, తదితరులు పాల్గొన్నారు.

# చైనా మాంజా విక్రయిస్తే కఠిన చర్యలు

### పోలీస్ కమిషనర్ రశ్మిపెరుమాళ్



**ప్రజాపక్షం/ సిద్దిపేట :** చైనామాంజా వినియోగం నిషిద్ధమని..వాడినా, విక్రయించిన వారిపై కఠిన చర్యలు తప్పవని సిద్దిపేట పోలీస్ కమిషనర్ సాధన రశ్మీ పెరుమాళ్ హెచ్చరించారు. ప్రజల ప్రాణ రక్షణ దృష్టిలో ఉంచుకొని ప్రమాదాలకు కారణమవుతున్న చైనా మాంజా వినియోగాన్ని ప్రభుత్వం నిషేధించిందని అన్నారు. చైనా మాంజా కారణంగా ద్విచక్ర వాహనదారులు, పాదచారులు పక్షులు తీవ్రంగా గాయపడటంతో పాటు ప్రాణ నష్టం సంభవించిన సంఘటనలు చోటుచేసుకున్నాయని సిపి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లా ప్రజలు ఈ విషయాన్ని గమనించి తమ పిల్లలను చైనా మాంజా వినియోగానికి దూరంగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. నిబంధనలు పాటిస్తూ చైనా మాంజా వల్ల కలిగే ప్రమాదాల నుండి ప్రాణభద్రతకు సహకరించాలని సూచించారు. జిల్లాలో ఎక్కడైన నిషేధిత చైనా మాంజా వినియోగించినట్లు సమాచారం ఉన్నట్లయితే వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని, వారి వివరాలను గోప్యంగా ఉంచుతామన్నారు

# మానవాళి దోపిడీ విముక్తికి మార్క్సిజమే శరణ్యం

**ప్రజాపక్షం/నర్సంపేట :** మానవాళి దోపిడి విముక్తికి మార్క్సిజమే శరణ్యం అని ఎం సిపిఐ [యు] వరంగల్ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ పెద్దారపు రమేష్ అన్నారు. మార్క్సిజం అధ్యయనం ఆచరణ ఓంకార్ పాత్ర అనే అంశంపై డివిజన్ సదస్సును నర్సంపేట పట్టణంలోని ఓంకార్ భవన్ ఎం సిపిఐ [యు] కార్యాలయంలో ఎండి రాజా సాహెబ్ అధ్యక్షతన ఆదివారం నిర్వహించారు . ఈ సందర్భంగా పెద్దారపు రమేష్ మాట్లాడుతూ సమాజంలో రోజురోజుకు దోపిడి విస్తృతమవుతూ ప్రజల మధ్య అంతరాల పెరుగుతున్నాయని లాభాల పేరుతో పెట్టుబడిదారులు శ్రమజీవుల కష్టాన్ని దోచుకుంటూ పాలకుల సహకారంతో సంపదను సైతం కాజేస్తున్నారన్నారు. పెట్టుబడిదారులు కార్పొరేట్ శక్తుల ఆస్తులు అనేక రెట్లు పెరిగిపోతుండగా, పేద, మధ్యతరగతి ప్రజల జీవన ప్రమాణాలు భారీగా పడిపోతున్నాయని ఆకలి దారిద్రం నిరుద్యోగం ఆత్మహత్యలు నేరాలు విపరీతంగా పెరుగుతున్నాయని, ఇలాంటి పరిస్థితులలో పోరాటాలే ఏకైక మార్గమని శాస్త్రీయ అవగాహనతో ఉద్యమాలను ఉధృతం చేసి ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని పిలుపునిచ్చారు . అ రాష్ట్ర కమిటీ సభ్యులు బాపూరావు, రాగసుధ , కొమురయ్య, డివిజన్ సహాయ కార్యదర్శి రాజమౌళి , మల్లికార్జున్ , కలకోట్ల యాదగిరి, ఎండి మాషూక్, దామ సాంబయ్య గాజుల వెంకటయ్య,అనుమాల రమేష్, తదితరులు పాల్గోన్నారు.

## బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం



**ప్రజాపక్షం/రాయపర్తి:** రాయపర్తి మండలంలోని మైలారం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు బోయిని దేవేందర్ తండ్రి బోయిని కొమురయ్య బాధిత కుటుంబాన్ని ఎస్ ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్‌రెడ్డి పరామర్శించి 50 కెజిల బియ్యం, ఆయిల్ క్యాన్‌ను అందజేశారు. అనంతరం అదే గ్రామానికి చెందిన బోయిన సారమ్మ ఇటీవల అనారోగ్యంతో చికిత్స తీసుకొని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా పరామర్శించి ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్‌టి యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్, లేతాకుల మధుకర్ రెడ్డి, పరుపాటి రవీందర్ రెడ్డి, సంధి దేవేందర్ రెడ్డి, పెరటి యాదవరెడ్డి, గూడెల్లి వెంకటయ్య, బెల్లి ఎల్లయ్య, గాడపల్లి రాములు, గబ్బేట కొమురయ్య, గబ్బేట యాకయ్య, సంకినేని ఎల్లస్వామి, బాధ వీరన్న, బాధ సుధాకర్, చెన్నంగి తదితరులు పాల్గొన్నారు.

## స్కూల్ గేమ్స్‌లలో విజేతలకు బహుమతులు



ప్రజాపక్షం/సదాశివపేట : స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గ్రాండ్ మాస్టర్ సాజిద్, ముజీబ్ మాస్టర్‌ల ఆధ్వర్యంలో కుంగ్ ఖేలో ఇండియా స్కూల్ గేమ్స్‌లలో విజేతలకు బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమం నిర్వహించారు. గతంలో నిజామాబాద్, కరీంనగర్‌లో జరిగిన వూషూ కరాటే పోటీలలో విజయం సాధించిన విద్యార్థులకు అతిథుల చేతుల మీదుగా బెల్టులు, సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా పట్టణ ఇన్‌స్పెక్టర్ వెంకటేష్ మాట్లాడుతూ విద్యార్థులు నిరంతరం సాధన చేయాలని యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, మొబైల్ ఫోన్ వినియోగాన్ని తగ్గించాలని సూచించారు. భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలు మరింత నిర్వహించేందుకు తమ సహకారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సయ్యద్ రఫి,అనిల్, (డివైఎఫ్ఐ) అశ్వక్, పటేల్, మహమూద్, షఫీ, హాజీ, విజయ్, నసీర్, గని, వసీం, అక్రమ్, రామకృష్ణ రెడ్డి, మన్సూర్, అహ్మద్, లావణ్య, కోటి ఆర్ఫ్‌తో పాటు విద్యార్థుల తల్లిదండ్రుల యువకులు పాల్గొన్నారు.

## వడ్డె ఓబన్న త్యాగాలు మరువలేనివి

### జిల్లా గ్రంథాలయ చైర్మన్ కేడం లింగమూర్తి



ప్రజాపక్షం/ హుస్నాబాద్ : వడ్డె ఓబన్న అలనాటి రజకారులకు ఎదురొడ్డి పోరాటం చేసిన స్వాతంత్ర్య సమరయోధుడని, అయన త్యాగాలు మరువలేనివని జిల్లా గ్రంథాలయ చైర్మన్ కేడం లింగమూర్తి అన్నారు. ఆదివారం హుస్నాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో వడ్డె ఓబన్న 219 వ జయంతి వేడుకలను తెలంగాణ వడ్డెర జనచైతన్య సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కేడం లింగమూర్తి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. వడ్డె ఓబన్న స్ఫూర్తిగా నేటి యువత రాజకీయంగా, సామాజికంగా ఎదగాలని పిలుపు నిచ్చారు. వడ్డెరుల ఐఖ్యతకు గుర్తుగా ఆయన విగ్రహంను ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జెఎసి హుస్నాబాద్ నియోజకవర్గం కో ఆర్డినేటర్ వీరన్న యాదవ్, ఒయు జెఎసి చైర్మెన్ శ్రీనివాస్, వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వెంకటేశ్, రవిందర్, అక్కన్నపేట వడ్డెర సంఘం అధ్యక్షులు కుమార్, తదితరులు పాల్గొన్నారు.